## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం



భద్రతా చెక్కు అందజేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 28 : పోలీసు శాఖలో సేవలందించి, మృతిచెందిన పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అండగా నిలుస్తుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు అన్నారు. జిల్లాలోని ఈజ్‌గాం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఎండీ బషీరుద్దీన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. కాగా, పోలీసు శాఖ నుంచి భద్రతా ఎక్స్‌గ్రేషియా కింద రూ.8 లక్షలు మంజూరవగా, సంబంధిత చెక్కును సోమవారం భార్య గోరి బేగంకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, ఆర్ఐలు పెద్దన్న, అంజన్న, నాగుల్ మీరా, ఏవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వర్మ తదితరులున్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

వేమనపల్లి, ఏప్రిల్ 28 : నీల్వాయి జడ్పీ ఉన్నత పాఠశాల 2008-09 పదో తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో అ'పూర్వ' సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలన గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, బాపురావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, గీత, లక్ష్మీనివాస్‌ను సన్మానించారు.

## కుమారుడి జ్ఞాపకార్థం అన్నదానం



అన్నదానం చేస్తున్న మాసాడి శ్రీదేవి శ్రీరాములు

బెల్లంపల్లి, ఏప్రిల్ 28 : బోయపల్లి గ్రామానికి చెందిన బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయ, అన్నదాన ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు వారి కొడుకు విష్ణువర్ధన్ వర్ధంతి సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం కాలక్షేపం మండపంలో భక్తులకు భోజనం అందించారు. యేటా ఓ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది అన్నదానం చేపట్టినట్లు తెలిపారు.

## తుమ్మ చెట్లు తొలగించిన బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట, ఏప్రిల్ 28 : కాసిపేట మండలం దేవాపూర్ నుంచి కొండాపూర్ యాప గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న తుమ్మ చెట్లను సోమవారం బీఆర్ఎస్ నాయకులు తొలగించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో స్పందించిన బీఆర్ఎస్ నాయకులు మడావి అనంతరావు, అట్కపురం రమేశ్, ఎండీ రహెమాన్, దుర్గం రాజేశ్, జాడి వేణు, ఆత్రం మహేశ్ ముళ్ల చెట్లను తీసేశారు. దీంతో వాహనాదారులు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్‌ను అనుమతించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 28 : ఆర్‌వోఎఫ్ఆర్ పట్టా భూముల్లో ట్రాక్టర్ ద్వారా వ్యవసాయం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని బెజ్జూర్ మండలం కాటేపల్లి గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి, వినతి పత్రం అందజేశారు. 30 ఏళ్ల నుంచి ఆర్‌వోఎఫ్ఆర్ భూముల్లో వ్యవసాయం చేస్తున్నామని, వాటికి హక్కు పత్రాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నామని తెలిపారు. ప్రస్తుతం అటవీ శాఖ అధికారులు ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేయకూడదని ఇబ్బందులు పెడుతున్నారని, దీనిపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామస్తులు సకారం, పోశాలు, లాలయ్య పాల్గొన్నారు.

## 60 మందికి ఇంటర్వ్యూ

నస్పూర్, ఏప్రిల్ 28 : వేసవి సెలవుల్లో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలకు రీసోర్స్‌పర్సన్లుగా సేవలందించేందుకు దరఖాస్తు చేసుకున్న 60 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు సోమవారం డీసీఈబీ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. వివిధ రకాల అంశాలపై ప్రశ్నలు అడిగిన అధికారులు, మెరుగైన స్కోర్ సాధించిన వారిని ఎంపిక చేశారు. ఆదిలాబాద్ డైట్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, మంచిర్యాల సమగ్ర శిక్షా క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, లెక్చరర్లు కిశోర్‌కుమార్, సురేశ్, డీసీబీ సెక్రటరీ మహేశ్వర్‌రెడ్డి, చౌదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడలు

రెబ్బెన, ఏప్రిల్ 28 : మే డే దినోత్సవం పురస్కరించుకొని బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీ, జీఎం కార్యాలయంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ముగ్గులు, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు జీఎం విజయభాస్కర్‌రెడ్డి బహుమతులు అందించారు. ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, సీఎంవోఏ ఏరియా సెక్రటరీ వీరన్న, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జూపాక రాజేశ్, కిరణ్‌బాబు, శ్రీనివాస్, జగ్గయ్య, నాయకులు అంజయ్య, లక్ష్మీనారాయణ, రారాజు, సంతోష్‌కుమార్, స్వామి, గణేశ్, ఓదేలు, శమీ, వేణు, నరేశ్, సత్యనారాయణ, తిరుపతి, తిరుమల పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 28 : చెన్నూర్ మండలం ఆస్నాద్ సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొమ్మెర ఏఈ కేశెట్టి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్ మరమ్మతులతో పాటు, సర్క్యూట బ్రేకర్ ఏర్పాటు చేయనుండగా, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వాంకిడి, ఏప్రిల్ 28 : మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానలు అవలంభిస్తున్నదని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు ఆరోపించారు. కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, మరోవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, నాయకులు సంజీవ్, గౌస్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

నస్పూర్, ఏప్రిల్ 28 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి కృషిచేస్తామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చెన్నూర్, కన్నెపల్లి, మంచిర్యాల, నర్సాపూర్, మందమర్రి, బావురావుపేట ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నస్పూర్ : అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

### ఇసుక లభ్యత పెంచేందుకే రీచ్‌లు..

జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు నూతనంగా ఐదు ఇసుక రీచ్‌లను మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, అధికారులతో సమావేశం నిర్వహించారు. నూతనంగా ముల్కల్ల, వేంపల్లి 1, 2, తాళ్లపల్లి, ఇందారం ఇసుక రీచ్‌లను ప్రారంభించినట్లు చెప్పారు. వీటికి రోడ్డు, ర్యాంప్ వర్క్ నిర్వహన మున్సిపల్, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మైన్స్ అండ్ జియోలజీ అసిస్టెంట్ డైరెక్టర్ జగన్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

### విద్యార్థులకు సన్మానం..

జిల్లాలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహం, బాలికల కళాశాల వసతి గృహం విద్యార్థులు రవీందర్, అభినయ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించగా, కలెక్టరేట్‌లో కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అధికారులు పురుషోత్తం నాయక్, దుర్గాప్రసాద్, వసతి గృహం సంక్షేమాధికారులు మోసిన్ అహ్మద్, సుధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నైపుణ్య శిక్షణ ప్రారంభం..

కలెక్టరేట్‌లో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యం అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో మొదటి విడుతలో భాగంగా 40 మంది ఎంపికయ్యారని, సీ, సీ ప్లస్ ప్లస్, జావా, పైథాన్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. టాస్క్ సీఈవో శ్రీకాంత్ స్నేహ, స్టేట్ కో ఆర్డినేటర్ నవీన్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఇందారం వద్ద ఇసుక రీచ్ ప్రారంభం..

జైపూర్, ఏప్రిల్ 28 : ఇందారం గోదావరి వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. గ్రామస్తుల అవసరాలు, ఇండ్ల నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించి, ఇసుక తీసుకెళ్లాలని తెలిపారు. మైనింగ్ ఏడీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావు, కార్యదర్శి సుమన్, నాయకులు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

మందమర్రి, ఏప్రిల్ 28 : మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో నాలుగు వరుసల జాతీయ రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యాపల్ ఏరియా వాసులు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. సుమారు ఏడు దశాబ్దాల క్రితం ఏర్పడిన యాపల్‌లో 1, 2, 21, 22, 23 వార్డుల్లో సింగరేణి, సింగరేణేతర కుటుంబాలు 10 వేలకు పైగా నివాసముంటున్నాయని పేర్కొన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి వైపు బస్సుల్లో వెళ్లాలంటే నాలుగు వరుసల జాతీయ రహదారి దాటాల్సి ఉంటుందని తెలిపారు. ఎలాంటి సౌకర్యం లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు ఐదుగురు చనిపోయారని వాపోయారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యాపల్ వాసులు ఎండీ అబ్బాస్, వనం నర్సయ్య, సంతోష్, బీవీ రాజిరెడ్డి, జీ రవివర్మ, ఎండీ కరీంపాషా, ఎన్ శ్రీధర్, కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, ఏప్రిల్ 28 : తాండూర్ తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీసులు సంయుక్తంగా భూ తగాదాల పరిష్కార వేదిక, ప్రజావాణి తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తులపై 15 రోజుల్లోగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షించి, సమస్యకు పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు. డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఏప్రిల్ 28 : కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ దివ్యాంగుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నగురారపు సుమన్ ఆధ్వర్యంలో దివ్యాంగులు ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్నకు వినతి పత్రం అందించారు. ఐదు శాతం రిజర్వేషన్‌తో ఇండ్లు కేటాయించాలని కోరారు. మండలాధ్యక్షుడు కూడికల సంతోష్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, గౌరవాధ్యక్షుడు భూక్యా సునిత, మహిళా అధ్యక్షురాలు కళావతి, ముంతమల్ల రోజా, షేఫీబాబా, రాజయ్య, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

### ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 28 : ప్రజావాణిలో అందిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. సంబంధిత శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

# కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 28 : కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. సీఎంవోగా నియామకమైన తర్వాత మొదటిసారి శ్రీరాంపూర్ ఏరియాను సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా జీఎం ఆఫీస్‌లో జీఎం ఎం శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ భీబత్సవ ఘణంగా సన్మానించారు. ఆర్కే 8 కాలనీ డిస్పెన్సరీని సందర్శించారు. డీవైసీఎం డాక్టర్ రమేశ్‌బాబు సౌకర్యాలు వివరించారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, సమ్మయ్య, బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు సీఎంవోను కలిసి సన్మానించారు. ఈఈ చంద్రశేఖర్, డీవైజీఎం అరవిందరావు, ఏఎస్‌వో శ్రీధర్‌రావు, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, డాక్టర్ వేదవ్యాస్, హెల్త్ ఆఫీసర్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, ఎస్ఈ కిరణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, ఫారెస్ట్ ఆఫీసర్ మేఘన పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఏప్రిల్ 28 : బెల్లంపల్లి సింగరేణి ఏరియా దవాఖానను చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్ సందర్శించారు. వార్డులు, వైద్యం అందుతున్న తీరు పరిశీలించారు. నూతన వైద్యులను నియమించడమే కాకుండా ప్రత్యేక వైద్య నిపుణులనూ నియమిస్తామన్నారు. అంతకుముందు ఆయనకు ఏరియా దవాఖాన డీవైజీఎంవో మధుకుమార్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు అనుముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, ఏప్రిల్ 28 : మందమర్రి ఏరియా జీఎం కార్యాలయానికి వచ్చిన సీఎంవో కిరణ్‌రాజ్ కుమార్‌కు జీఎం దేవేందర్ పుష్పగుచ్ఛం అందించి, సన్మానించారు. అనంతరం కేకే డిస్పెన్సరీని సందర్శించారు. కార్మిక కుటుంబాలకు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీబీజీకేస్ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు ఆయనను సన్మానించి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఏరియా ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, ఇంజినీర్ వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం(ఈ అండ్ ఎం) ఎస్ సురేశ్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, డీవైఎస్ఈ రవి, మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీజ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కమిటీ సభ్యులు రమణ, దాసరి శ్రీనివాస్, లక్ష్మణ్, వీరారెడ్డి, తిరుపతి, బైరి శంకర్, శివ, సారంగపాణి, రాజేశ్, మహబూబ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28 : రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానను సీఎంవో కిరణ్ రాజ్ కుమార్ సందర్శించారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, కాంట్రాక్టు వైద్య సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. దవాఖానలో పిల్లల వార్డు తెరిపిస్తామని, వైద్యులను నియమిస్తామన్నారు. ఖాళీగా ఉన్న స్పెషలిస్టుల, పారామెడికల్ సిబ్బంది నియామకానికి కసరత్తు చేస్తున్నామని తెలిపారు. దవాఖాన డీవైసీఎంవో ప్రసన్నకుమార్, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జైపూర్, ఏప్రిల్ 28 : ఎస్టీపీపీ ఆవరణలోని సింగరేణి డిస్పెన్సరీని సీఎంవో కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగులకు వైద్యులు అందిస్తున్న ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించి, ఔట్ పేషంట్ల వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు రవీందర్, శ్యామల, డిస్పెన్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగంలో బదిలీలు సహజం

లక్సెట్టిపేట, ఏప్రిల్ 28 : ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న లక్సెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అసదుల్లా షరీఫ్‌కు పట్టణంలోని కోర్టు ఆవరణంలో సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మానించారు. గడికొప్పుల కిరణ్ కుమార్, ఏజీపీ సత్యం, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు, నరేందుల సురేందర్, భూమారెడ్డి, రాజారాం రెడ్డి, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, పాల్ సుధాకర్, నళినికాంత్, సుమన్ చక్రవర్తి, సత్యగౌడ్, పాల్సన్, భనావత్ సంతోష్, పద్మ, షఫీక్, రెహమతుల్లా, రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, శివశంకర్, సజని పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో అమలు చేయాలి

దహెగాం, ఏప్రిల్ 28 : భూ భారతి చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. దహెగాం మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎమ్మెల్సీ దండే విఠల్, ఏడీ మనోహర్, తహసీల్దార్ దామెర కవిత, మండల ప్రత్యేకాధికారి సాజీవన్, సింగిల్‌విండో చైర్మన్ కొంద్ర తిరుపతిగౌడ్, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఎస్ఎన్ఎల్ సేవా శిబిరం

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 28 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మంగళవారం వినియోగదారుల సేవా శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ డీఈ కొండలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు వినియోగదారుల సేవా మాసంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు మరింత దగ్గరయ్యేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వినియోగదారులు తమ సమస్యలు, సలహాలను సైతం శిబిరంలో అందించవచ్చని వివరించారు. శిబిరంలో ఇంటర్ నెట్ కనెక్షన్లు, సిమ్ కార్డులు, బిల్లులకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు తదితర వాటి పరిష్కారం పొందవచ్చని వివరించారు.

## సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి, ఏప్రిల్ 28 : వేసవి సెలవుల సందర్భంగా స్పోకెన్ ఇంగ్లిష్ ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ సూచించారు. సింగరేణి పాఠశాలలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్‌తో కలసి శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. సింగరేణి పాఠశాలలో నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన విద్యనిందిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మంచిర్యాల బార్‌కు డ్రా

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 28 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూతబడిన బార్ల స్థానంలో కొత్తవాటి నిర్వహణకు మంగళవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో డ్రా తీయనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి కే జీ నందగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 26 వరకు దరఖాస్తులకు అవకాశం ఇవ్వగా, మంచిర్యాల బార్‌కు 15, బెల్లంపల్లి బార్‌కు ఒక దరఖాస్తు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు. కాగా, మంచిర్యాల బార్‌కు మంగళవారం డ్రా తీయనున్నట్లు తెలిపారు. అయితే బెల్లంపల్లి బార్ కోసం ఒకే దరఖాస్తు వచ్చినట్లు, దీంతో మే 6వ తేదీ వరకు తిరిగి దరఖాస్తులు స్వీకరించేందుకు గడువు పొడిగించినట్లు వివరించారు.

## మామిడి మార్కెట్ ప్రారంభం

బెల్లంపల్లి, ఏప్రిల్ 28 : బెల్లంపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ ఆవరణలో మామిడికాయల మార్కెట్‌ను సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జిల్లా అధికారి షాబుద్దీన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఉద్యానవన శాఖ, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు. అలాగే ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన 14 మంది విద్యార్థులకు మాజీ సీడీఎస్ అధ్యక్షురాలు తోడే పద్మారెడ్డి స్మారకార్థం ఆయన కొడుకు, ఎన్ఆర్ఐ తోడే వెంకట కృష్ణారెడ్డి రూ.2500 చొప్పున అందించగా, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం కాంటా చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించారు.

## 'ఇందిరమ్మ కమిటీ బోగస్'

భీమారం, ఏప్రిల్ 28 : భీమారంలో ఇందిరమ్మ కమిటీ బోగస్ అని, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే ప్రాధాన్యముంటున్నదని, కమిటీని రద్దు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట రవి, కోట శ్రీరాములు, అనపర్తి దేవదాస్, సోను, కోట రాజేశం డిమాండ్ చేశారు. కమిటీ ఏర్పాటు చేసి, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతుండగా, ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కమిటీని నిలదీశారు. ఇతర పార్టీల నుంచి వచ్చినవారు కమిటీలో ఉన్నారని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల పేర్లు తీసివేస్తున్నారని, అర్హుల పేర్లు తొలిగించడం ఎందుకని ప్రశ్నించారు.

## వేసవి శిక్షణ శిబిరాలు

నస్పూర్, ఏప్రిల్ 28 : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 14 ఏండ్లలోపు పిల్లలకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా క్రీడాధికారి రాజ్‌వీర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 996 35 39234 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బస్ షెల్టర్ ప్రారంభం

జైపూర్, ఏప్రిల్ 28 : జైపూర్ సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం గేట్ ఎదుట కార్మికుల సౌకర్యార్థం యాజమన్యం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను సోమవారం జీఎం శ్రీనివాసులు ప్రారంభించారు. కార్మికుల ఇబ్బందుల దృష్ట్యా యూనియన్ నాయకులు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వగా, స్పందించిన యాజమాన్యం ఈ షెల్టర్ నిర్మించింది. కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, ఏజీఎం ఈఅండ్ఎం మధన్‌మోహన్, సీఎంవోఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, పవర్ మేక్ ప్లాంట్ హెడ్ అఖిల్‌కపూర్, డీజీఎం సివిల్ అజాజుల్లా ఖాన్, 800 మెగావాట్ల కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రావు, పర్సనల్ అధికారి తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 28 : విద్యార్థుల పీజులు వెంటనే విడుదల చేయాలని సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 14 లక్షల మంది విద్యార్థులకు రూ.4 వేల కోట్ల పీజులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు స్పష్టం చేశారు. ఇటీవల కాకతీయ వర్సిటీలో 28 నుంచి పరీక్షలు జరుగాల్సి ఉండగా, రెండోసారి వాయిదా వేశారని పేర్కొన్నారు.

## కొలతల ప్రకారం యూనిఫాం కుట్టించాలి

కెరమెరి, ఏప్రిల్ 28: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంను కొలతల ప్రకారం కుట్టించేలా చూడాలని కెరమెరి ఎంఈవో ఆడే ప్రకాశ్ అన్నారు. మండలంలోని ఐకేపీ సీసీలతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐకేపీ ఏపీఎం జగదీశ్వర్, సీసీలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉండాలి

కౌటాల, ఏప్రిల్ 28 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో బుద్దే రమేశ్ అన్నారు. మండలంలోని ముత్తంపేటలో సోమవారం లబ్ధిదారుల లిస్టును పరిశీలించి, వారి ఇంటి పరిస్థితులను నేరుగా వెళ్లి పరిశీలించారు. అనంతరం నర్సరీని పరిశీలించి, మొక్కల పురోగతిని పరిశీలించి సూచనలు చేశారు.

## విరాళం అందజేత

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 28 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్‌రోడ్డులో నూతనంగా నిర్మించిన మహాప్రస్తానం నిర్వహణకు పద్మనాయక (వెల్మ) సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రూ.10 లక్షలను ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుకు కమిటీ సభ్యులు సోమవారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి కిషన్ రావు, మలరాజ్ రామరావు, పాలసాని సత్యనారయణ రావు, పానుగంటి రంగారావు, నడిపెళ్లి శ్రీనివాస్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

వేమనపల్లి, ఏప్రిల్ 28 : మండలంలోని కల్మలపేట గ్రామానికి చెందిన బద్ది లచ్చయ్యను హత్యచేసిన మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బొగుట మధు అలియాస్ మహేశ్‌ను సోమవారం అరెస్టు చేసినట్లు ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. కోటపల్లిలోని సర్కిల్ కార్యాలయంలో సోమవారం వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కల్మపేట గ్రామానికి చెందిన బద్ది లచ్చయ్య కొంత కాలంగా ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున హత్యకు గురయ్యాడు. స్థానికులు గమనించి, లచ్చయ్య కొడుకు నారాయణకు సమాచారం అందించగా, ఆయన నీల్వాయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా హత్యచేసింది లచ్చయ్య అల్లుడు, మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బొగుట మధు అలియాస్ మహేశ్‌గా గుర్తించారు. అతడిని సోమవారం మంచిర్యాలలో అదుపులోకి తీసుకొని విచారించగా, కర్రతో కొట్టి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని ఏసీపీ తెలిపారు. హత్య చేసిన అనంతరం రూ. 33,600, లచ్చయ్య సెల్‌ఫోన్‌తో పరారైనట్లు ఒప్పుకున్నాడని వెల్లడించారు. నిందితుడి నుంచి రూ.33,660, హత్యకు ఉపయోగించిన గడి కొయ్యను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 24 గంటల్లో కేసు చేధించిన సీఐ సుధాకర్, ఎస్ఐలు శ్యామ్‌పటేల్, రాజేందర్‌ను ఏసీపీ అభినందించారు.

## ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

నెన్నెల, ఏప్రిల్ 28 : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన దుర్గం బాల స్వామి (28) ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజిన్ కింద పడి మృతిచెందాడని హెడ్ కానిస్టేబుల్ విజయ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం బాల స్వామి ట్రాక్టర్ పనుల కోసం వెళ్లి తిరిగి వస్తున్నాడు. గ్రామ సమీపంలో రోడ్డు దాటుతుండగా, అదుపు తప్పి రోడ్డు కిందకు పడిపోయింది. ఈ క్రమంలో ట్రాక్టర్ పల్టీలు కొట్టడంతో బాలస్వామి ఇంజిన్ కింద పడిపోయాడు. విషయం తెలుసుకుని స్థానికులు అక్కడికి వెళ్లి, బాలస్వామిని బయటకు తీశారు. బెల్లంపల్లి దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## అడవి పంది దాడిలో రైతుకు గాయాలు

కోటపల్లి, ఏప్రిల్ 28 : కోటపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన రైతు దుర్గం శేఖర్ సోమవారం అడవి పంది దాడిలో గాయపడ్డాడు. దుర్గం శేఖర్ వరి పంట చూసేందుకు వెళ్లగా, ఒక్కసారిగా పంది దాడిచేసింది. వెంటనే శేఖర్‌ను చెన్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## అనారోగ్యంతో బాలింత మృతి

కాసిపేట, ఏప్రిల్ 28 : కాసిపేట మండలం మల్కెపల్లికి చెందిన బాలింత పీ రజిత(28) సోమవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. తెలిసిన వివరాల ప్రకారం.. 20 రోజులు క్రితం కరీంనగర్‌లోని దవాఖానలో రజిత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. కాగా, అనారోగ్య సమస్య రావడంతో తిరిగి కరీంనగర్ దవాఖానకు తీసుకువెళ్లారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ దవాఖానలో మృతి చెందింది.

## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

తాండూర్, ఏప్రిల్ 28 : నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. తాండూర్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమతి పత్రాలు లేని బైకులతో పాటు, ఆటోలను గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, నేర నియంత్రణలో భాగస్వాములవ్వాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. మాదారం ఎస్ఐ సౌజన్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పలువురిపై కేసు

రెబ్బెన, ఏప్రిల్ 28 : రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి వెళ్లే దారిలో అనుమతి లేకుండా రాస్తారోకో చేసి, ప్రజలకు ఇబ్బంది కలిగించిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. 25వ తేదీన కొందరు లారీ డ్రైవర్లు, ఇతరులు అనుమతి లేకుండా రాస్తారోకో చేశారని, ప్రజలకు ఇబ్బందితో పాటు ట్రాఫిక్ తలెత్తిందని పేర్కొన్నారు. అయితే జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, అనుమతి లేకుండా రాస్తారోకో చేసినందున కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## ఈదురు గాలులతో మోస్తరు వర్షం

వాంకిడి, ఏప్రిల్ 28 : మండల కేంద్రంలో సోమవారం ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం నల్లటి మబ్బులు కమ్ముకోవడంతో రైతులు ఆందోళన చెందారు. అలాగే పలు గ్రామాల్లో వర్షం కురిసింది.

## మే డే పోస్టర్ల విడుదల

చెన్నూర్, ఏప్రిల్ 28 : కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి ఫౌలు ఆరోపించారు. చెన్నూర్ పట్టణంలో సోమవారం మే డే పోస్టర్లను విడుదల చేశారు. సీపీఐ మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య, నాయకులు సుంకరి చందు, సూత్రం నారాయణ, మదునయ్య, శంకరయ్య, రాయమల్లు, శంకర్ పాల్గొన్నారు.

వేమనపల్లి, ఏప్రిల్ 28 : వేమనపల్లి మండల కేంద్రంలో మే డే పోస్టర్లను ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, నాయకులు బాపు, పురుషోత్తం, శంకర్, నాగయ్య, మంజుల, కళావతి, శ్రీవాణి, తేజస్విని మల్లేశ్, తిరుపతి, సత్యం పాల్గొన్నారు.

తాండూర్, ఏప్రిల్ 28 : మాదారం టౌన్‌షిప్‌లో ఎస్‌సీసీడబ్ల్యూయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మే డే పోస్టర్ విడుదల చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు బుచ్చన్న, నాందేవ్, తిరుపతి, సురేశ్, శకుంతల, ఓదమ్మ, చంద్రక్క, యశోద, పోశక్క, మల్లీశ్వరి, సీహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 28 : వాతావరణంలో వచ్చిన మార్పును దృష్టిలో పెట్టుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రసాద్ రైతులకు సూచించారు. ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పుకోవాలని తెలిపారు. అనంతరం ఆస్నాద్, పొన్నారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఏవో యామిని, ఏఈవో సాగర్ ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

మందమర్రి, ఏప్రిల్ 28 : సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు 10వ వేజ్‌బోర్డు సిఫార్సుల ప్రకారమే వేతనాలు, పెన్షన్లు చెల్లిస్తున్నారని, 11వ వేజ్‌బోర్డు ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జక్కం రాజన్న, శనిగారపు రాజేశ్, ఆసం కొమరయ్య, నియిన శంకర్, ఖలీల్, జెట్టి రవి, తులసీరాం, కొమురయ్య, రాజనర్సు, తుంగపిండి శంకర్ పాల్గొన్నారు.